RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

17 జూన్ 2023

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :102

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో 1,241 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్.. రేపే నోటిఫికేషన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యూఆర్ఎస్)లలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించింది. కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో మొత్తం 1,241 ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాల భర్తీకి శనివారం(జూన్ 17) నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఇందులో 854 పీజీ సీఆర్‌టీ పోస్టులు కాగా.. 273 సీఆర్‌టీ, 77 పీఈటీ, 12 ఎస్ఓ ఖాళీలున్నాయి. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లోని పోస్టులకు మహిళలు మాత్రమే అర్హులు. ఈ నెల 26 నుంచి జులై 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. https://schooledu.telangana.gov.in లో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఈ ఉద్యోగాలకు రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

# గోడమీద పొంగులేటి..

### కాంగ్రెసా.. బీజేపీనా..? తేల్చుకోలేని మాజీ ఎంపీ

కన్ ఫ్యూజన్ లో కార్యకర్తలు

పొంగులేటి నిర్ణయం కోసం ఎదురు చూస్తున్న జూపల్లి

ముగిసిన ముహూర్తాలు

మంచి రోజుల కోసం మరో నెల ఆగాల్సిందే!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పొంగులేటి అడుగులు కాంగ్రెస్ లోకా.. బీజేపీలోకా అనేది క్యాడర్ ను గందరగోళంలో పడేస్తోంది. ఇటూ మాజీ మంత్రి జూపల్లినీ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. హస్తం పెద్దలతో మంతనాలు సాగిస్తూనే.. కమలనాథులతో టచ్ లో ఉన్నారని టాక్. పండితుల సూచన మేరకు తాను ఏ పార్టీలో చేరేది ఈ నెల 14న వెల్లడిస్తానని ప్రకటించిన ఆయన తన నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఇవాళ నుంచి నెల రోజుల వరకు మంచి ముహూర్తాలు లేవు. ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే నెల రోజులు ఆగాల్సిందే..

హైదరాబాద్ : ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యం ప్రస్తుతానికి గందరగోళంలో ఉంది. ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకొంటారా..? బీజేపీలో చేరుతారా..? అన్నది ఎటూ తేలలేదు. ఓ వైపు బీజేపీతో టచ్ లో ఉంటూనే కాంగ్రెస్ నాయకులతో మంతనాలు సాగించడం గమనార్హం. ఈ నెల 9న ఖమ్మంలో అనుచరులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన శ్రీనివాసరెడ్డి తన నిర్ణయాన్ని 14వ తారీఖు ఉదయం హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి ప్రకటిస్తానని చెప్పారు. అనుచరులు ఆయన కాంగ్రెస్ లో చేరతారంటూ సంకేతాలిచ్చారు..? పొంగులేటి


వివరాలు 2లో..

# హైదరాబాద్ కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఘన స్వాగతం పలికిన గవర్నర్ తమిళసై, సీఎం కేసీఆర్

నేడు రాజ్ భవన్ లో బస

రేపు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో పరేడ్ కు హాజరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భాగ్యన గరం చేరుకున్నారు. ఢిల్లీ నుండి బేగంపేట విమానాశ్రయానికి చేరు కున్న రాష్ట్రపతికి తెలంగాణ గవర్నర్ తమిళసై, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వాగతం పలికారు. వీరితో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్రమంత్రులు, డీజీపీ తదితరులు కూడా ఉన్నారు. రాష్ట్రపతికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. ఈ రోజు రాత్రి రాజ్ భవన్ లో ఆమె బస చేస్తారు. శనివారం ఉదయం దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరగనున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కు హాజరవుతారు.

# ఎన్నికల్లో మనం గెలవాలంటే..

### పార్టీ శ్రేణులకు అశోక్ గెహ్లోట్ కీలక సూచన

- గెలుపొందే వారికే టికెట్లు ఇస్తామన్న గెహ్లోట్
- రెండు నెలల ముందు అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడి
- రాజకీయాల్లో సక్సెస్ కావాలనుకునేవారికి సహనం ఉండాలని సూచన

వివరాలు 2లో..



### లైంగిక వేధింపుల కేసులో తమిళనాడు
# మాజీ డీజీపీకి జైలు శిక్ష!

- తనను మాజీ డీజీపీ రాజేశ్ దాస్ లైంగికంగా వేధించారంటూ మహిళా ఐపీఎస్ ఫిర్యాదు
- ఆయన్ను దోషిగా తేల్చిన విల్లుపురం కోర్టు
- మూడేళ్ల కఠిన కారాగార శిక్ష.. రూ.10 వేల జరిమానా విధింపు
- రాజేశ్ దాస్ కు సహకరించిన ఎస్పీకి రూ.500 జరిమానా

వివరాలు 2లో..





# ఒడిశా ప్రమాద బాధితులకు రూ.10 కోట్లు ఇస్తా..

### ఆర్థిక నేరగాడు సుఖేశ్ ప్రకటన

- మనీ లాండరింగ్ కేసులో జైలులో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్
- తాను విరాళం ఇచ్చేందుకు అనుమతివ్వాలని రైల్వే మంత్రికి లేఖ
- బాధ్యతాయుతమైన పౌరుడిగా సాయం చేయాలని అనుకుంటున్నట్లు వెల్లడి
- చట్టబద్ధంగా సంపాదించిన మొత్తాన్ని ఇస్తానని ప్రకటన

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అతడో ఆర్థిక నేరగాడు.. వందల కోట్ల మనీ లాండరింగ్ కేసులో విచారణ ఖైదీగా జైలులో ఉన్నాడు.. అప్పుడప్పుడు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులపై సంచలన ఆరోపణలు చేస్తుంటాడు.. ప్రియురాలిగా చెప్పుకునే

వివరాలు 2లో..

# నేను ల్యాండ్ లార్డ్ ని... దేవుడి భూములు కబ్జా చేయాల్సిన అవసరం నాకేంటి?

- తూంకుంట వేంకటేశ్వర స్వామి భూముల కబ్జా వ్యవహారం
- తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్న మంత్రి మల్లారెడ్డి
- తాను వేల ఎకరాల భూస్వామినని వెల్లడి
- తూంకుంట భూములు దేవాదాయశాఖకు చెందినవని స్పష్టీకరణ



వివరాలు 2లో..

# అమరవీరుల త్యాగం.. కల్వకుంట్ల వారి భోగం

- " వీళ్లు పుట్టకపోతే తెలంగాణ లేదట!
- దీక్ష చేయకుంటే రాష్ట్రమే రాకుండెనట.
- ఉద్యమంలో వీళ్లేనట, కొట్లాడింది, తెలంగాణ తెచ్చింది దొర ఒక్కడేనట!" అంటూ కామెంట్స్ చేశారు షర్మిల.

వివరాలు 2లో..




# చర్లపల్లి జైల్లో కేసీఆర్‌కు డబల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తా..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.లక్షల కోట్ల అవినీతి చేసిన సీఎం కేసీఆర్ కు చర్లపల్లి జైల్లో డబల్‌బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని టీపీసీసీ రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్‌యాదవ్‌ప్రమాణ స్వీకారం చేయడగా ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌ని చిత్తుగా

వివరాలు 2లో..

# సరికొత్త పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టిన జీహెచ్ఎంసీ

- పౌర సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు వార్డు కార్యాలయాలు అందుబాటులోకి
- 150 డివిజన్లలో 150 వార్డు కార్యాలయాల ఏర్పాటు
- కాచిగూడలో వార్డు కార్యాలయం ప్రారంభించిన కేటీఆర్



వివరాలు 2లో..

# నాకు క్రిమినల్స్ అంటే చిరాకు... ఈ దరిద్రులా మనల్ని పాలించేది?

పిఠాపురంలో వారాహి యాత్ర

వాడీవేడిగా ప్రసంగించిన పవన్ కల్యాణ్

సినిమాల కంటే రియల్ లైఫ్ లోనే ఎక్కువ చేస్తానని వెల్లడి

పిఠాపురాన్ని విడిచి వెళ్లబోనని వ్యాఖ్యలు

తన రెండు చెప్పులు ఎవరో కొట్టేశారంటూ వ్యంగ్యం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జనసేనాని పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురంలో వారాహి విజయ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ వాడీవేడిగా ప్రసంగించారు. తనకు క్రిమినల్స్ అంటే చిరాకు అని స్పష్టం చేశారు. "నేరాలు చేసి రాజకీయాల్లోకి వచ్చిన వీళ్లా మనలను పాలించేది..

వివరాలు 2లో..



### దేశ రెండో రాజధానిగా
# హైదరాబాద్ ను చేస్తే స్వాగతిస్తాం



- రెండో రాజధానిగా హైదరాబాద్ అవుతుందనే నమ్మకం ఉందన్న విద్యాసాగర్ రావు
- అన్ని పార్టీలు కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని సూచన
- రెండో రాజధాని అయ్యే అన్ని లక్షణాలు హైదరాబాద్ కు ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్

వివరాలు 2లో..

# గోడమీద పొంగులేటి..

## కాంగ్రెసా.. బీజేపీనా..? తేల్చుకోలేని మాజీ ఎంపీ

- మొదటి పేజి తరువాయి

కూడా డైరెక్టుగా తాను ఏ పార్టీలో చేరాతాననేది చెప్పకుండా కార్యకర్తల అభిప్రాయాన్ని గౌరవిస్తానని వెల్లడించారు.
మారిన పొలిటికల్ సీన్ పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం తర్వాత రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. గత శనివారం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు రవితో జూపల్లి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో మరో నేత భేటీ అయి మంతనాలు జరిపారు. కర్నాటక పీసీసీ చీఫ్? డీకే శివకుమార్ నుంచి పిలుపు రావడంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు బెంగళూరుకు వెళ్లారు. అక్కడ ఏమేం విషయాలు మాట్లాడుకున్నారనేది తెలియలేదు. బెంగళూరు సమావేశం ముగిశాక ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పొంగులేటి, జూపల్లి భేటీ అయ్యారు. కోమటిరెడ్డి నివాసానికి శ్రీధర్ బాబుతో కలిసి పొంగులేటి చ్చారు. పొంగులేటి మీడియా కంట పడకుండా వెళ్లిపోగా.. జూపల్లి మీడియాతో మాట్లాడుతూ..'టీ తాగడానికి మాత్రమే కోమటిరెడ్డి దగ్గరికి వచ్చాను. ఏ పార్టీలో చేరుతామనేది ఇంకా డిసైడ్ కాలేదు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాను'అని చెప్పారు.

సీట్ల సర్దుబాటు సాధ్యమా..?
ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 సీట్లు కోరే అవకాశం ఉంది. ఆ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ముఖ్యంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి సొంత జిల్లా కావడం గమనార్హం. దీనితో పాటు ఆయన కంటోన్మెంట్ సీటునూ తన వర్గానికే కేటాయించాలని పొంగులేటి కోరుతున్నట్టు సమాచారం. మొత్తంగా ఆయన 11 సీట్లు కోరుతున్నారు.
ముహూర్తాల్లేవ్..! సహజంగా ముహూర్తాలు నమ్మే పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఈ నెల 14వ తేదీన ఏకాదశి తిథితో కూడిన అశ్వనీ నక్షత్రం ఉండటంతో విజయం కలుగుతుందని భావించారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు అసలు విషయాన్ని వెల్లడిస్తానని 9వ తేదీన ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించారు. ముందుగా వెల్లడించిన 14వ తేదీ రోజు విషయాన్ని ప్రకటించక వాయిదా వేశారు. ఎప్పుడనేది ఇంకా చెప్పనేలేదు.
శుక్రవారం (జూన్ 16న) ఉదయం 8.41 గంటలకు చతుర్దశి మొదలైంది. శనివారం ఉదయం వరకు చతుర్దశి... ఆపై అమావాస్య ఉంటుంది. తర్వాత ఆషాడమాసం స్టార్టవుతుంది. సో ఇప్పట్లో మంచి మూహూర్తాలు లేవు. ముహూర్తాల కోసం పొంగులేటి ఇంకా నెల రోజులు ఆగాల్సిందే. అప్పటికి ఎన్నికల హడావుడి మరింత ఊపందుకుంటుంది. ఇంతకూ పొంగులేటి ఏం చేయబోతున్నారు..? ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది తెలియక క్యాడర్ గందరగోళంలో పడింది. పొంగులేటి నిర్ణయం కోసం మాజీ మంత్రి జూపల్లి కూడా వెయిటింగ్ లో ఉన్నారు.

## నాకు క్రిమినల్స్ అంటే చిరాకు... ఈ దరిద్రులా మనల్ని పాలించేది?

- మొదటి పేజి తరువాయి

ఈ దరిద్రులా మనల్ని పాలించేది... ఈ సన్నాసులా మనల్ని పాలించేది... గూండా గాళ్లు, రౌడీలు, హంతకులు... సిగ్గుండాలి మనకు ఇలాంటి వాళ్లతో పాలింపబడడానికి" అంటూ పవన్ కల్యాణ్ ఆగ్రహంతో ఊగిపోయారు. తానేమీ సినిమా మాటలు మాట్లాడడంలేదని, సినిమాలు కంటే రియల్ లైఫ్ లోనే ఎక్కువ చేస్తానని, గొడవలు అంటే తనకేమీ భయం లేదని స్పష్టం చేశారు. తాను తెగించి పోరాడతానని అన్నారు.
అంతకుముందు, ఆయన మాట్లాడుతూ, శ్రీపాద శ్రీ వల్లభుడు పుట్టిన పిఠాపురం గడ్డకు రావడాన్ని అదృష్టంగా భావిస్తానని తెలిపారు. ఒక దశాబ్ద కాల ప్రయాణంలో తాను ఎందుకు గట్టిగా నిలబడ్డాను అంటే అది ప్రజల భవిష్యత్ కోసమేనని, పుట్టబోయే ప్రతి బిడ్డ భవిష్యత్ కోసమేనని వెల్లడించారు. గోదావరి తల్లి ఈ నేలను ఎలా అంటిపెట్టుకుని ఉంటుందో, నేను కూడా నేలను అంటిపెట్టుకుని ఉంటాను అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.
ఒక వయసు వచ్చాక ప్రజలకు కావాల్సింది ఉపాధి అవకాశాలు, అభివృద్ధి అని పేర్కొన్నారు. అయితే, తాను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ లా ఏదో చేసేస్తానని చెప్పబోనని, కానీ ఒళ్లు వంచి మీ భవిష్యత్ కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు. పిఠాపురం వస్తే తనకు దేవతా విగ్రహాల విధ్వంసం గుర్తొస్తుందని అన్నారు.
"ఇక్కడి దేవతా విగ్రహాలను కొందరు వ్యక్తులు ధ్వంసం చేస్తే పిచ్చోళ్లు చేశారని చెప్పారు. 2019 నుంచి ఇప్పటివరకు అన్ని విగ్రహాలను పిచ్చోళ్లే ధ్వంసం చేశారా? హిందూ వర్గాలకు, ఇతర వర్గాలకు గొడవలు పెట్టించి మళ్లీ ఓట్లు చీల్చి అధికారంలోకి రావాలనే చచ్చు ఆలోచన ఈ ముఖ్యమంత్రిది. రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై వైసీపీ కన్ను పడింది. తిరుమలలో శ్రీవారి ట్రస్టు ఉంటుంది. ఇక్కడ 10 వేలు విరాళం ఇస్తే, రూ.300కి బిల్లు ఇస్తారు... మిగతా రూ.9 వేల పైచిలుకు ఎటు వెళతాయో ఎవరికీ తెలియదు. వైసీపీ దోపిడీదారులకు ఒకటే చెబుతున్నా... ఏడుకొండల స్వామితో ఆడుకుంటున్నారు... ఒక్కొక్కడు నామరూపాల్లేకుండా పోతారు. ఆలయాల విధ్వంసం ఘటనల్లో ఈ సీఎం ఒక్కరినైనా పట్టుకున్నారా?" అని ప్రశ్నించారు.
ఇక, వైసీపీ నేతలతో జరుగుతున్న చెప్పుల యుద్ధంపై పవన్ వ్యంగ్యాస్త్రం విసిరారు. "నా రెండు చెప్పులు ఎవరో కొట్టేశారు. వైసీపీ సర్కారు గుడిలోకి కూడా నా రెండు చెప్పులు పట్టుకుని వెళ్లిపోతోంది. నా చెప్పులు దొంగిలించింది ఎవరో కనిపిస్తే పట్టుకోండి... నా చెప్పులు నాకు ఇప్పించండి ప్లీజ్" అంటూ ఎత్తిపొడిచారు.
తాను సనాతన హిందువునని, అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. కానీ ఈ చచ్చు వైసీపీ ప్రభుత్వం మతాల విద్వేషం రెచ్చగొడుతోందని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## చర్లపల్లి జైల్లో కేసీఆర్‌కు డబల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తా..

- మొదటి పేజి తరువాయి

ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ సీనియర్‌నేత సోనియా గాంధీ పుట్టిన రోజు ఉన్నందున ఆమెకు కానుకగా తెలంగాణలో కాంగ్రెస్‌ని గెలిపించి గిఫ్ట్‌గా ఇవ్వాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్‌లేకపోతే తెలంగాణ ఉద్యమం పుట్టకపోయి ఉండేదన్న కేటీఆర్ వ్యాఖ్యలకు రేవంత్‌రెడ్డి కౌంటర్‌ఇచ్చారు. మంత్రి కేటీఆర్‌కి చరిత్ర తెలియదని, కేంద్రంలో అధికారం కోల్పోయినా, ఏపీలో చీకటిలో కలిసిన తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం సోనియాగాంధీ
రాష్ట్రాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓట్లడగాలని, ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ప్రాంతాల్లో కాంగ్రెస్ ఓట్లడుగుతుందని అన్నారు.

## సరికొత్త పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టిన జీహెచ్ఎంసీ

- మొదటి పేజి తరువాయి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రభుత్వం సరికొత్త పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి వార్డు పాలన వ్యవస్థ అందుబాటులోకి తెచ్చింది. పౌర సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా 150 డివిజన్లలో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసింది. ఇవి శుక్రవారం ప్రారంభమయ్యాయి. కాచిగూడలో వార్డు కార్యాలయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె. తారక రామా రావు ఈ ఉదయం ప్రారంభించారు. జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో వార్డు కార్యాలయాలను మంత్రులు, మేయర్, అధికారులు ప్రారంభిస్తున్నారు. పురపాలనలో మరో సంస్కరణకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. వికేంద్రీకరణ, ప్రజలు కేంద్రంగా పాలనే తమ లక్షమని ఆయన స్పష్టం చేశారు. వార్డు కార్యాలయాల్లోనే కనీస పౌరసేవలు, ఫిర్యాదులు పరిష్కారమవుతాయన్నారు. ప్రతి డివిజన్ కార్యాలయంలో 10 మంది అధికారుల బృందం ఉంటుందని, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలో సమస్యలు పరిష్కారమవుతాయని ట్విట్టర్ వేదికగా తెలిపారు. సిటిజన్ చార్టర్‌కు అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు.

## అమరవీరుల త్యాగం.. కల్వకుంట్ల వారి భోగం

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ సీఎం కేసీఆర్ పై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల మరోసారి ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. సిద్ధిపేట మంత్రి కేటీఆర్ గురువారం (జూన్ 15వ తేదీన) చేసిన కామెంట్స్ పై స్పందించారు. కేసీఆర్, ఆయన తనయుడు, మంత్రి కేటీఆర్ ఉద్యమాల తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు. 1200 మంది అమరుల త్యాగాలపై రాజ భోగాలు అనుభవిస్తూ.. రాష్ట్ర సంపదను దోచుకుతింటున్నారని వ్యాఖ్యానించారు. ఉద్యమం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులను.. సకల జనులను అవమానించడమే మీ సంస్కారమా..? అని ప్రశ్నించారు.తెలంగాణ చరిత్రను, త్యాగాలను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోందని వైఎస్ షర్మిల చెప్పారు. స్వరాష్ట్రంలో అమరులకు గుర్తింపు లేదని, వస్తాయనుకున్న ఉద్యోగాలు రాలేదన్నారు.
"ఉద్యోగులకు జీతాలు లేవు. కార్మికులకు హక్కులు లేవు. ప్రశ్నించే హక్కును రద్దు చేసి కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తూ...
బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుత అంటే కానీ బ్రతకలేని పరిస్థితి. ఉద్యమ ఆకాంక్షలను పక్కన పెట్టి..
తెలంగాణ పదాన్ని పార్టీ నుంచే తుడిపేసి..
జై తెలంగాణ అంటే.. నై తెలంగాణ అని చెప్తున్న పెద్ద తెలంగాణ ద్రోహి కేసీఆర్.
ఇక తనది పార్టీ కాదని మిషన్ అని చెప్తున్న దొర..మీది పార్టీ అని ఎవరన్నారు ? " అంటూ ట్విట్టర్ లో ఆరోపించారు వైఎస్ షర్మిల.

## ఒడిశా ప్రమాద బాధితులకు రూ.10 కోట్లు ఇస్తా..

- మొదటి పేజి తరువాయి

హీరోయిన్ కు ప్రేమ లేఖలు కూడా రాస్తుంటాడు. ఇప్పుడేమో తనలోని మానవత్వాన్ని బయటపెట్టాడు. అతడే సుఖేశ్ చంద్రశేఖర్!! ఒడిశా రైలు ప్రమాద బాధితులకు సాయంగా రూ.10 కోట్లు ఇవ్వనున్నట్లు సంచలన ప్రకటన చేశాడు. ఈ మేరకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు సుఖేశ్ చంద్రశేఖర్ లేఖ రాశాడు. రూ.10 కోట్లను విరాళంగా బాధితులకు ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరాడు. తాను వ్యక్తిగతంగా, చట్టబద్ధంగా సంపాదించిన మొత్తాన్ని ఇస్తానని పేర్కొన్నాడు. రైలు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల చదువు కోసం ఆ మొత్తాన్ని వినియోగించాలని విజ్ఞప్తి చేశాడు.
"మన ప్రభుత్వం ఇప్పటికే బాధిత ప్రజలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందజేస్తోంది. ఒక బాధ్యతాయుతమైన, మంచి పౌరుడిగా.. రూ. 10 కోట్లను ఆ కుటుంబాలు/పిల్లలు, భావి యువత కోసం ప్రత్యేకంగా వినియోగించే నిధిగా అందిస్తున్నాను. తమ ప్రియమైన వ్యక్తిని/కుటుంబాన్ని పోషించే వారిని కోల్పోయిన వారి చదువుల ఖర్చుల కోసం కేటాయించాలని కోరుతున్నా" అని లేఖలో రాసుకొచ్చాడు.
ఇక ఒడిశా రైలు ప్రమాదంలో 288 మంది చనిపోగా, 1200 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు స్పష్టమైన కారణమేంటనేది ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది.

## లైంగిక వేధింపుల కేసులో తమిళనాడు మాజీ డీజీపీకి జైలు శిక్ష!

**హైదరాబాద్ :** లైంగిక ఆరోపణల కేసులో తమిళనాడు మాజీ డీజీపీ రాజేశ్ దాస్ దోషిగా తేలారు. తన తోటి మహిళా పోలీసు అధికారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని నిర్ధారిస్తూ విల్లుపురం కోర్టు ఆయనకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. రూ.10 వేల జరిమానా కూడా వేసింది. అయితే ఈ తీర్పుపై 30 రోజుల్లో ఆయన అప్పీలుకు వెళ్లచ్చని పేర్కొంటూ, బెయిల్ కూడా మంజూరు చేసింది. ఇదే కేసులో అప్పటి చెంగల్‌పట్టు ఎస్పీ కన్నన్‌కూ న్యాయస్థానం జరిమానా విధించింది. రాజేశ్ దాస్‌పై ఫిర్యాదు చేసేందుకు చెన్నై వెళ్తున్న బాధిత మహిళా అధికారిని అడ్డుకున్నందుకు ఆయన్ను దోషిగా తేల్చింది. రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో పోలీసు సిబ్బంది సహా 68 మంది వ్యక్తుల వాంగ్మూలాలను కోర్టు నమోదు చేసింది. ఐపీఎస్ అధికారి రాజేశ్ దాస్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఓ మహిళా ఐపీఎస్ ఆఫీసర్ 2021 ఫిబ్రవరిలో ఫిర్యాదు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామి సభకు బందోబస్తు నిర్వహించేందుకు వాహనంలో వెళ్తున్న సమయంలో తనను లైంగికంగా వేధించారని పేర్కొన్నారు. దీనిపై చర్యలు చేపట్టిన నాటి అన్నాడీఎంకే ప్రభుత్వం.. రాజేశ్ దాస్‌ను సస్పెండ్ చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీతో ఈ వ్యవహారంపై విచారణ జరిపించింది. ఘటన జరిగిన సమయంలో తమిళనాడు స్పెషల్ డీజీపీ హోదాలో రాజేశ్ దాస్ ఉన్నారు.

## ఎన్నికల్లో మనం గెలవాలంటే..

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గెలిచే సత్తా ఉన్నవారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇస్తుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్పష్టం చేశారు. ఎన్నికలకు రెండు నెలల ముందు అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. రాజకీయాల్లో సక్సెస్ కావాలనుకునే వారికి సహనం ఉండాలని అన్నారు. రాజస్థాన్ యూత్ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టికెట్ రాలేదని నిరాశపడొద్దని, పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, సహనంతో ముందడుగు వేసేవారే రాజకీయాల్లో సక్సెస్ అవుతారని గెహ్లాట్ అన్నారు. ఎన్నికల్లో మనం గెలవాలంటే... విజయం సాధించే సత్తా ఉన్నవారికే టికెట్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. టికెట్ల కోసం ఢిల్లీలో తిరిగినా ఉపయోగం ఉండదని... ఎన్నికలకు రెండు నెలల ముందు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రెండు నెలల ముందు అభ్యర్థులను ప్రకటించడం వల్ల వారు వారి నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయడానికి వీలు కలుగుతుందని చెప్పారు.

## ఎన్నికల్లో మనం గెలవాలంటే..

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి గెలిచే సత్తా ఉన్నవారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇస్తుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్పష్టం చేశారు. ఎన్నికలకు రెండు నెలల ముందు అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. రాజకీయాల్లో సక్సెస్ కావాలనుకునే వారికి సహనం ఉండాలని అన్నారు. రాజస్థాన్ యూత్ కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టికెట్ రాలేదని నిరాశపడొద్దని, పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, సహనంతో ముందడుగు వేసేవారే రాజకీయాల్లో సక్సెస్ అవుతారని గెహ్లాట్ అన్నారు. ఎన్నికల్లో మనం గెలవాలంటే... విజయం సాధించే సత్తా ఉన్నవారికే టికెట్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. టికెట్ల కోసం ఢిల్లీలో తిరిగినా ఉపయోగం ఉండదని... ఎన్నికలకు రెండు నెలల ముందు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రెండు నెలల ముందు అభ్యర్థులను ప్రకటించడం వల్ల వారు వారి నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయడానికి వీలు కలుగుతుందని చెప్పారు.

### నేను ల్యాండ్ లార్డ్ ని...

## దేవుడి భూములు కబ్జా చేయాల్సిన అవసరం నాకేంటి?

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఓ భూకబ్జా వివాదంలో చిక్కుకోవడం తెలిసిందే. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలక పరిధిలో పురాత వెంకటేశ్వరస్వామి ఆలయంగా, అక్కడే మల్లన్న గుడి నిర్మించేందుకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేయడం వివాదానికి దారితీసింది. ఇక్కడ అనేక దేవాలయాలు ఉండగా, కొత్తగా మరో ఆలయం నిర్మించాల్సి అవసరం ఏంటని వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రశ్నించారు. ఆలయ భూముల విలువ పెరగడంతో కబ్జాదారుల కన్నుపడిందని, ఆలయ భూమి వ్యవహారం కోర్టులో నడుస్తుండగా మంత్రి మల్లారెడ్డి తన అనుచరులతో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ట్రస్ట్ సభ్యులు ఆరోపించారు. దీనిపై మంత్రి మల్లారెడ్డి స్పందించారు. దేవుడి భూములు కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. తాను ల్యాండ్ లార్డ్ నని, వేల ఎకరాల భూస్వామిని అని తెలిపారు. తూంకుంట వేంకటేశ్వరస్వామి ఆలయ భూములు దేవాదాయశాఖకు చెందినవని వెల్లడించారు.

## దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ను చేస్తే స్వాగతిస్తాం

- మొదటి పేజి తరువాయి

దేశానికి రెండో రాజధాని అయ్యే అవకాశం హైదరాబాద్ కు ఉందని, సెకండ్ క్యాపిటల్ అవుతుందనే నమ్మకం తనకు ఉందని మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ రెండో రాజధాని కావాలనే విషయాన్ని అంబేద్కర్ కూడా చెప్పారని, రాజ్యాంగంలో ఆ విషయం ఉందని అన్నారు. దీనికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని సూచించారు.
ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ... దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ను చేస్తే సంతోషమేనని, దీన్ని తాము స్వాగతిస్తామని చెప్పారు. రెండో రాజధానికి కావాల్సిన అన్ని లక్షణాలు హైదరాబాద్ కు ఉన్నాయని అన్నారు. అయితే, సెకండ్ క్యాపిటల్ కావడం వల్ల హైదరాబాద్ కు అదనంగా వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.

# జర్నలిస్టుల పిల్లల ఫీజుల రాయితీకి డీఈఓ అంగీకారం

**నేరుగ దరఖాస్తులు చేసుకోవాలని సూచనమండల విద్యాశాఖ అధికారులకు తగిన సూచనలువినతి పత్రం అందించిన జిల్లా కమిటీ**

**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో పీజుల రాయితీలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ప్రతినిధులు గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఈఓ ను కలిసి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ గత ఏడాది ఇచ్చిన విధంగా ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రొసిడింగ్‌ను ఇవ్వడం తో పాటు ఆయా మండలాల విద్యాధికారులకు తగిన సూచనలు చేసి ఉచిత విద్య అమలు జరిగేలా చూడాలని కోరారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు విద్యను అందించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన విద్యాశాఖ అధికారి విజయకుమారి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించేందుకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. తగిన ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు జర్నలిస్టులు తమ గుర్తింపు కార్డులతో దరఖాస్తులను




డిఈఓ కార్యాలయంలో కానీ, మండలంలో ఎంఈఓ కార్యాలయాల్లో కానీ అందించి సంబంధిత పాఠశాలలకు నేరుగా లేఖలను అందించేలా కూడా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు తగిన విదంగా మండలాల ఎంఈఓ లకు సూచనలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టియూడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, బాల్‌రెడ్డి, కోశాధికారి బిక్షపతి, సహాయకార్యదర్శి వెంకట్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొటగడ్డ శ్రీనివాస్, కోశాధికారి శేషారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్, శామీర్‌పేట ప్రెస్ క్లబ్ రవికుమార్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన( 5వ రోజు) శ్రీ గండి పోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు...!



**శుభ తెలంగాణ :**మండలంలోనీ గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న ఆదిపరాశక్తి దేవాలయం గండి పోచమ్మ దేవాలయంలో బుధవారం చండీయాగ సమేత మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. చండీయాగ, పూర్ణాహుతి ,కార్యక్రమం అభిషేక కార్యక్రమాలు, పేద పండితులు వేదమంత్రాల నడుమ ఆదిపరాశక్తి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ,భక్తులకు స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు .ఈ కార్యక్రమాలలో పెనుగొండ శ్రీనివాసరావు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దశాబ్ది గిరిజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం తండాలో రాష్ట్ర అవతరణ మరియు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఈ ఉత్సవాల్లో నియోజకవర్గస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు మరియు నియోజకవర్గంలోని అన్ని తాండాల ప్రజలు పాల్గొనీ ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పండగ వాతావరణం లో 20 రోజులపాటు చిన్న పెద్ద అందరు కలిసి పండుగ వాతావరణం లో ఉత్సవాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా జరుపుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీబాయి బాబు సింగ్' గౌరారం తాండ సర్పంచ్ రవి, గౌరారం సర్పంచ్ అనసూయ శంకర్ కోమటి చెరువు తాండ సర్పంచ్ ద దేవరావు సొసైటీ డైరెక్టర్ శ్రీరామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ నాయక్ మరియు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఏడు గేదలు మృతి.




**శుభ తెలంగాణ** :కామారెడ్డి జిల్లా పిట్లం నిజాంపేట్ హైవే రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఏడు గేదెలు చనిపోయి హైవే రోడ్డుపైనే పడి ఉన్నాయి ప్రజలు గమనించాలి బర్రెలు ఎవరివైనా పోయి ఉంటే871,2656767 గల నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు పొందవలసిందిగా నారాయణఖేడ్ పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం

- **పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి రాకతో వందల వాహనాలలతో స్వాగతం పలికిన 6 మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :పాలకుర్తి నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల నుండి నియోజకవర్గానికి అభ్యర్థి లేకపోవడంతో ప్రజలు నిరాశతో ఏమి చేయాలో తెలియని స్థితిలో మాకు ఒక మంచి నాయకుడు ఉంటే బాగుంటుంది అని అనుకునేవారు అతిక్రమంలో రేవంత్ రెడ్డి గారి పాదయాత్రలో ఘన స్వాగతం పలికిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు అన్నా మాకు ఒక మంచి నాయకున్ని పంపు అని మొరపెట్టుకున్న పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు దీనికి చెల్లించిన రేవంత్ రెడ్డి గారు ఎవరు అయితే బాగుంటుంది దయారాకర్ రావు ను ఎదుర్కొనే శక్తి ఎవరికీ ఉన్నది అని వెతికి వెతికి ఈరోజు పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ముందుకు పంపించిన మన ప్రియతమ నాయకుడు రేవంత్ రెడ్డి గారు పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా మన ప్రియతమ నాయకురాలు శ్రీమతి డాక్టర్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని మన ముందుకు పంపించారు . ఇప్పుడు మన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఝాన్సీ మేడం గారిని గెలిపించుకొని రేవంత్ రెడ్డి గారికి మనం ఒక గిఫ్ట్ గా ఇవ్వాలి దానికి ప్రతి కార్యకర్త ఒక్క ఆరు నెలలు సమిష్టి కృషితో ఎటువంటి దురాశతో పోకుండా ఎవరు ఎటువంటి డబ్బు ఆశ చూపించిన చూడకుండా ప్రతి కార్యకర్త కాంగ్రెస్ జెండా పట్టుకుని పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి ఝాన్సీ మేడం గారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించి దయాకర్ రావు నిరంకుశ పాలనకు సమాధి కట్టడానికి ప్రతి ఒక కార్యకర్త పని చేయాలి కార్యకర్తలారా మేలుకోండి తెలంగాణ పేరు చెప్పుకొని మన అమ్మ సోనియా అమ్మని మోసం చేసిన వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అతనికి బుద్ధి చెప్పాలి అంటే చంద్రశేఖర రావు గద్దె దించే వరకు పోరాడుదాం కార్యకర్తలారా మేల్కోండి మేలుకోండి మనకు ఒక కాళికాదేవిని పంపించిన పరమశివుడు అంతటివాడు మన తెలంగాణ రాష్ట్ర సారథి రేవంత్ రెడ్డి గారు అతని నమ్మకాన్ని మన బొమ్మ చేయకూడదు. మనం ఇన్ని సంవత్సరాల నుండి ఎంతగా కుమిలిపోతున్నామో ఎంతగా నలిగిపోతున్నామో మన ఆత్మవిశ్వాసాన్ని రేపటి మన ప్రియతమ నాయకురాల్ని అధిక మెజారిటీతో గెలిపించి మనం సత్తా చాటుదాం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

## రాష్ట్రంలో నేరాలు పెరిగాయనడం కరెక్ట్ కాదు.. డబ్బు కోసమే ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్..



**శుభ తెలంగాణ :** ఏపీలో నేరాలు పెరిగాయనడం కరెక్ట్ కాదన్నారు ఏపీ డీజీపీ రాజేంద్రనా థ్‌రెడ్డి. విశాఖ ఎంపీ కుటుంబం కిడ్నాప్ ఘటనలో గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నామని ఆయన తెలిపారు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లోనే ఉందని డీజీపీ అన్నారు. డబ్బుకోసమే ఎంపీ కుటుంబసభ్యులను కిడ్నాప్ చేశారని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. రౌడీషీటర్లు లేకుండా విశాఖ ప్రశాంతంగా ఉంది. ఏపీ క్రైమ్‌రేట్ తగ్గిందని స్పష్టం చేశారు. భూ కబ్జాల కేసులు తక్కువ నమోదవుతున్నాయి. గంజాయి పంటలను రెండు సంవత్సరాల నుండి ధ్వంసం చేస్తున్నాం. గంజాయి అమ్మేవాళ్లపై పీడీ యాక్ట్‌లు పెడుతున్నాం. ఒరిస్సా నుండి గంజాయి వస్తోంది.. మన రాష్ట్రంలో గంజాయి సాగు లేదు. నిందితులకు వేగంగా శిక్షలు పడుతున్నాయి అని వెల్లడించారు..

## నేను సైతం ప్రజా సేవకే అంకితం -బండారి లక్ష్మ రెడ్డి

**బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు తాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 వేల ఆర్థిక సహాయం అందజేత**



**శుభ తెలంగాణ :**తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన ఉద్యమ నాయకురాలు, మాజీ వార్డు మెంబర్ లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వారి కుటుంబానికి ఎల్లవేళల తోడుగా ఉంటానని ఆయన వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యని నింపారు అదేవిధంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి సహకారం మేరకు మరియు ఎం బి సి మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ ద్వారా వారి స్వగ్రామం వాసలమర్రి కి వెళ్లి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి 20,000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బి ఎల్ ఆర్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చర్లపల్లి కంటెస్టర్ కార్పొరేటర్,బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, షేర్ మానెమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు

## బీసీ కుల, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అప్లికేషన్ గడువును పెంచాలి.

- **రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య.**
- **రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి.**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**బీసీ కులాలలోని వెనుకబడిన తరగతుల కులవృత్తులు చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే అప్లికేషన్ గడువును మరో 15 రోజులు పెంచాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పున్నం సారయ్య మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులవృత్తుల చేతివృత్తుల వారు ప్రభుత్వం అందజేసే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం అప్లికేషన్ చేయడం కోసం మీసేవ కేంద్రాలకు వెళితే సర్వర్ డౌను మరియు తదితర కారణాలవల్ల అందరూ దరఖాస్తు చేసుకోలేక చేతివృత్తులు కులవృత్తుల వారు తీవ్ర ఇబ్బందులకు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి విషయంపై స్పందించి బిసి కులవృత్తులు చేతి వృత్తుల వారు దరఖాస్తు కోసం మరింత గడువు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, నాయకులు రమేష్, సాగర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన కాశీ విశ్వనాథ్

**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా కాశీ విశ్వనాథ్ నూతన బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు హత్యలు జరగకుండా యధాశక్తిన సమన్వయంతో పనిచేసి శాంతి భద్రతల పరిరక్షణకు రాజీ లేకుండా పనిచేస్తామన్నారు అలాగే స్టేషన్ సిబ్బందితో కలిసి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా శాంతి భద్రతలను పరిరక్షిస్తామన్నారు

## ప్రైవేటు పాఠశాలలో ఫీజు దోపిడీలు అరికట్టాలి

**(తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** ఈరోజు విద్యార్థి సంఘాల జాకు ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో సమావేశం చేసుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ సురేష్ బాబు , పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శేఖర్ లు మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి తమ ఇష్టారాజ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పాఠశాలలో చేరడానికి అడ్మిషన్ కొరకు, ఎంట్రన్స్ పరీక్ష కోసం ఫీజు, పాఠ్యపుస్తకాలు కొనుక్కోవడానికి ఫీజులు, బట్టలకు ఫీజులు, చదువుకు డొనేషన్ల రూపంలో అధిక మొత్తంలో ఫీజులు, టీసీలు ఇవ్వాలన్న అధిక మొత్తంలో ఫీజులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.పాఠశాలలో కనీస విద్యా అర్హతలు లేని ఉపాధ్యాయులను గ్రౌండ్ ఫెసిలిటీ లేకుండా నడిపిస్తున్నటువంటి పాఠశాలలను, అనుమతి లేని పాఠశాలలను, ఫిట్నెస్ లు లేకుండా నడిపిస్తున్నటువంటి బస్సులపై పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో కూడా విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో స్వయంగా పుస్తకాలు అమ్ముతుంటే ఫోటోలు తీసి పెట్టిన అధికారుల పర్యవేక్షణ మాత్రం శూన్యంగా మారింది. అధికారుల గనక మారకపోతే, పట్టించుకోకపోతే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తునా పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com